నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
యాదాద్రి భువనగిరి
శుక్రవారం 24 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 24, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు PAGES : 12



దేవరకొండ రోడ్ షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్

12లో..

# బీఆర్ఎస్‌తోనే దేవరకొండ అభివృద్ధి

- పోడు భూముల సమస్యకు చెక్ పెడతాం
- ఇండస్ట్రియల్ పార్క్, ఖిల్లా అభివృద్ధికి కృషి గిరిజన బావోజీలకు ప్యాకేజీ అమలు
- దేవరకొండ రోడ్‌షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- పెద్దఎత్తున హాజరైన జనం

- రవీంద్రకుమార్‌ను గెలిపించండి. అభివృద్ధి బాధ్యత నాది
- మిగిలి ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- వేగంగా లిఫ్ట్‌ల నిర్మాణం పూర్తి చేస్తాం

'ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో పదేండ్లలో దేవరకొండ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులతో కలిపి రూ.12వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు చేశాం. దేవరకొండ మున్సిపాలిటీలో 100 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. మరోసారి రవీంద్రకుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మిగిలి ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తాం. నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత కూడా నాదే' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. దేవరకొండలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రోడ్‌షోకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేవరకొండలో ఇండస్ట్రియల్ పార్క్, వేగంగా లిఫ్ట్‌ల నిర్మాణం పూర్తి చేస్తామని, కొత్త మండలాల ఏర్పాటు, గిరిజన బావోజీలకు ధూపదీప నైవేద్యం కింద ప్యాకేజీలు అమలు చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంపై సీఎం కేసీఆర్‌కు ఉన్న కమిట్‌మెంట్ ఇంకెవరికీ ఉండదని, కాంగ్రెస్, బీజేపీ మాయమాటలను నమ్మొద్దని సూచించారు. ఈ నెల 30న దుమ్ము లేపుతూ, దమ్ము చూపుతూ కారు గుర్తుపై ఓట్లు పడాలని పిలుపునిచ్చారు. రోడ్‌షోకు పెద్దఎత్తున హాజరైన జనంతో దేవరకొండ గులాబీయమైంది.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్23 (నమస్తే తెలంగాణ)/ దేవరకొండ*



దేవరకొండలో మంత్రి కేటీఆర్ రోడ్ షోకు పెద్ద ఎత్తున హాజరైన జనం

## కట్కు వేస్తే వచ్చే కరెంట్ కావాలా.. కర్ణాటక చీకట్లు కావాలా?

2లో..

- కాంగ్రెస్ మాటలు నమ్మితే ఆగమైతం
- మానవీయ పాలనకు నిదర్శనం కేసీఆర్ సర్కార్
- మరింత అభివృద్ధికి మరోసారి ఆశీర్వదించండి
- రాజాపేట మండలంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రచారం



రాజపేట మండలం దూదివెంకటపూర్‌లో వృద్ధురాలికి షేక్ హ్యాండ్ ఇచ్చి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ అంటే నయవంచనకు మారుపేరు అని, అరవయ్యేండ్ల పాలనలో ప్రజలకు కన్నీళ్లే మిగిల్చిందని బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. రాజాపేట మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ నాడు దండుగ అన్న వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలు మోసమని, కట్కు వేస్తే వచ్చే కరెంట్ కావాలా.. కర్ణాటక చీకట్లు కావాలా? ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

*– రాజాపేట, నవంబర్ 23*

## కరువును పారదోలిన ఘనత సీఎం కేసీఆర్‌దే

- బీఆర్ఎస్‌తోనే అన్ని రంగాల అభివృద్ధి.. సంక్షేమం
- 24 గంటల కరెంట్, సాగునీటితో నేడు సంతోషంగా రైతులు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కారుచీకట్లే
- వలిగొండ మండలంలో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రచారం

తొమ్మిదిన్నరేండ్లలో అభివృద్ధితోపాటు సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ అన్ని వర్గాల్లో సంతోషం నింపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని, 24 గంటల కరెంట్, పుష్కలంగా అందుబాటులోకి వచ్చిన సాగునీటితో నేడు వ్యవసాయం పండుగలా మారిందని బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. వలిగొండ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పైళ్ల మాట్లాడుతూ కరెంట్ కోతలు పెట్టి ప్రజలను నట్టేట ముంచే కాంగ్రెస్ పాలన కావాలో, అభివృద్ధి చేసే బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

*– వలిగొండ, నవంబర్ 23*

3లో..



వలిగొండ మండల ఎం.తుర్కపల్లిలో ప్రజలకు నమస్కరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



వలిగొండ మండలం వెల్వర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారానికి హాజరైన జనం